

వాయునందనశతకము.

(శ్రీరామాయణ కథా మాలాలంకృతము)



ఉ॥ శ్రీరమణీయవేష! సురసిద్ధనిషేవితకర్ణభూష! వి
స్తారయశోభిలాష! రజితాచలచారుకీర్తిపోష! దు
ర్వార పరాక్రమోత్కట వివర్ధితతేజ! సమీరణాంజనా
స్ఫారతపఃఫలోదయ! కృపామయ! ధీమయ! వాయునందనా! ౧.

సీ॥ నిజముగ నామనంబునను నిన్నే శరణ్యముగాగ నమ్మి దు
ష్క్రియ లొనరించు విఘ్నముల బాపెదవంచు దలంచువాడ భా
నుజసచివుండవై రఘుతనూభవుదౌత్యము నిర్వహించి భూమి
జకును సంతసం బొసగు మేటివి గావె కో వాయునందనా!

॥ నీచులు నీదుభక్తవరు నిందలు మోపదలంచి రెయ్యెడన్
యోచనసేయు మెల్లయును నొప్పిదమున్ విధియించబూనుచున్
యాచనజేతు నిన్ను పరిహాసము జేయకుమయ్య యెల్లసం
కోచములన్ దెరల్చి నను గూర్మిన గావుము వాయునందనా! 3

॥ పరుల కొకింతయైన పరిపంథుడఁగాను మదీయకార్యమే
స్థిరముగ యుక్తమౌ పగిది సిద్ధినిగాంచ భజింతు నిన్ను ని
ష్కరుణ వహింప బోకుము యశంబఖిలంబాగి నీదె గావొకో
శరణశరణ్య దీనజనచందనబంధవ వాయునందనా! ౪

॥ రావణు డద్రిజారమణు రమ్య నికేతనమైన శైలమున్
గావరమొంది యెత్తుతరి గామవిరోధి తలంపు నిక్కమై
పావనమైన రూపమున భాసిలి యంజన కుక్షి[illegible]వి
శ్రావనమూర్తివైతివి ప్రచండ పరాక్రమ! వాయునందనా! ౫,

॥ అంజన కుక్షిలో సముదంచిత భంగి గ్రసించ[illegible] లస
త్కంజహితున్ ఫలంబనుచు దామసవృత్తి జరించవే మునుల్
భంజిత కుంజపుంజముల భ్రాంతిలి శాపమొసంగ గ్రు[illegible]
రంజిలవే విరించి వరరాజము లొప్పగ వాయునందనా! ౬

॥ నీదు సముద్భవోన్నతియు నీదు పరాక్రమ విక్రమాదులన్
మోదముగల్గి చెప్పుటకు మూర్ఖ[illegible]తో దలకొన్న శక్యమే
కాదదియైన మానసము గైకొనె నెమ్మనిని పూర్తిచేయగా
నీదియె భారమింక దరి మెల్లగ జేర్చుము వాయునందనా! ౭

। సురలను వేపు రావణుని సూదనమున్ నేరవేర్ప ధాత్రి నా
నరులకు మేటివై దనరి నర్మిలి వానర దివ్యమూర్తివై
సరసిజబాంధవాత్మజుని సమ్మతిజేరి తదీయసోదరున్
[illegible]న ఋష్యమూకమున గూనికనుంటివి వాయునందనా! ౮

వాయునందన శతకము.

ఉ॥ సఖ్య చరిత్రమెల్ల ఘనసత్ప్రీతమై దశరాజె జెప్ప నా
సాధ్యము గామి మానితిని జారుతరంబుగనుండి యుండినన్
సౌఖ్యమటంచు బూనితిని సమ్మతి నియ్యెడ రామచంద్ర సా
న్నిధ్యమునుండి వాంఛితము నిండి ఫలించగ వాయునందనా! ౯

ఉ॥ పుట్టినమీద పండనుచు బుట్టెడి సూర్యుని మ్రింగి వజ్రిచే
పట్టిన వజ్రపాతమున భంజితమై హనుభాగ మేర్పడన్
బట్టువహించి నిర్భయము బల్మిని మీఱనకుండు పెంచి చే
పట్టెగదా! నినున్ సురలు బ్రహ్మయు వేడగ వాయునందనా! ౧౦.

ఉ॥ దినకరు చెంత విద్యలను ధీరత బొందితి వాఖ్యానన్
దినకరపుత్రు మంత్రియయి దివ్యయశంబు వహించి మించి యం
జనసుతు కీర్తి బొందితివి సర్వనిగంతము లాశ్రయించు వా
రిని బరిమార్చ బూనితివి ప్రేలగ ధాత్రిని వాయునందనా! ౧౧.

ఉ॥ కమల భవాస్త్ర మొక్కటిని గాక సహస్ర మహాస్త్ర జాలమున్
సమరముఖంబునన్ జెయుచు సంపద యొప్పగ గామరూపివై
క్రమముగ బ్రహ్మచర్యమున విరాజిల నిమ్ముల ఋష్యమూకమం
దమరవరాత్మజాంత సమయంబాగి కోరవె వాయునందనా! ౧౨

ఉ॥ నీవు హితానుగుణ్యముగ నీరజనాభుని గా మమూర్తియై
వేదిని రాఘవాన్వయ సమృద్ధిని బెంచి సుమిత్ర సూతియా
సోదరు లక్ష్మణున్ గలసి శోభిలి మైథిల కన్యకామణిన్
మోదముతోడ జేకొనడె మోహము చొప్పడ వాయునందనా! ౧౩

ఉ॥ రాముడు సీతతో గలసి రంజిలి లక్ష్మణు గూడి ధీరుడై
కామిత దండకంబునను గాపురమున్ దగ జేయబూని యు
ద్దామయశంబుతో దసరి దానవమూకల మీట రావణుం
డామిక మెప్పు సీతగొని యార్తము నేగడె వాయునందనా



శా॥ రావణ సీతయౌ మిథిలరాజకుమారిక మిమ్ము గాంచి శో
కావహమగ్నయై తనదు యాభరణంబుల మూటగట్టి నా
నా విధయోవనల్ బ్రబల నర్మిలి మీకడ జారవేయగా
దైవ నియోగమై గనెడి ధన్యత గాంచవె వాయునందనా! ౧౫

ఉ॥ అట వనమందు రాముడు నిజాంగన గోల్పడి సానుజుండునై
కుటజ గుణాదికంబులను గ్రుమ్మరి జానకిగాన కెంతయున్
గటకట జెంది ఘోరమగు కానన మందొగి యేగి పంప చెం
గట నిలువంగ వారలను గాంచగ నేగవె వాయునందనా! ౧౬

ఉ॥ పొసగెడి మాటలన్ మనుజపుంగవులన్ గరగించి వెంటనే
వనరుహ మిత్రసూనునికి బ్రీతినొసర్ప దలంచి మూపునన్
యనుపమ సమీర వేగమున యుద్భటగుండవి వహించి మించి నా
హాసమున ఋష్యమూకమున కోయుగ జేర్పవె వాయునందనా! ౧౭

ఉ॥ అనుజుని కోపభీతి నటులర్కతనూజుడు ఋష్యమూకమం
దునికి వహించి నిర్భయతనుండి రఘూద్వహు దర్శనంబునన్
ఘనమగు సంశయంబెసగ గర్మలెఱుంగ వెలుంగు చేకొనన్
దినకర వంశ శేఖరుల దెచ్చితి వట్టుల వాయునందనా! ౧౮

చ॥ దినకరసూను నాత్మగత దీనతబాపి సమానకార్యులై
దనరెడి రాఘవార్కజుల దౌత్యమునందు బ్రవీణ తేర్పనన్
జనుచు సఖిత్వమిద్దరికి సాన్యత గాంచగ నగ్నిసాక్షిగా
నొనరిచి తౌర నిష్కపట ముల్లసిలంగగ వాయునందనా! ౧౯

చ॥ జనకజ వేసిపోయిన బ్రశస్త నిజాభరణాదికంబులన్
గొని రఘురాముడుం దటను గూర్మిని నిల్పి సఖిత్వబాంధవం
బనుపముగాగ జేసి వనితాపహృతిత్వ మహాపరాధియౌ
నరవర్యు వాలినేడ వైరము బెంపవె వాయునందనా! ౨౦

వాయునందనశతకము.

చ॥ అప్రజవిరోధహేతువిషయుం బొగి దేటబడంగ వాలి స
మ్ముఖనబడవేసి వానరనమూవరు భానుజు మెప్పుజేయు రా
ఘుని పదను[illegible]టుంగనము మోదముతో గొని రామునాజ్ఞ జే
జనకసుతన్ గనుంగొనెడి సత్కృతిబూనవె వాయునందనా! ౨౧.

చ॥ వనచరవీరులన్ గలసి వార్ధిసమీపము జేరి చింతతో
మనుతరి బక్షిరాడ్వరుని మ[illegible]వదోద్భవ సీత లంకలో
మానుట సెల్విలింగి యచ్చటికి మార్గము దోచకనుండు సౌహృదున్
వనటుమహాన స్వాగత మహార్యత దాటవె వాయునందనా! ౨౨

చ॥ వనధిని దాటునేగన్న నా[illegible]సి దాగిన మైనకాద్రి[illegible]
దనునయమొప్ప గూర్చి [illegible] రంభము నెల్ల ధ్వంసరించు [illegible]
దనసుబరీక్ష చేయుటకు [illegible] హారికి ఘూన ధీరతన్
జెనకి జయించవే సుర[illegible] మెచ్చగ వాయునందనా! ౨౩

చ॥ కినుకను సింహికాగ్రహము [illegible] ముదర్పవలించి యంతలో
దనుమువె మర్కఘూలిము[illegible]రపు రాహు బలంబు [illegible]
దనుజుల ధూమకేతువని దగ్గయు దోచగ లంక జేరవే
వనచరరూప[illegible] విరచి [illegible]ల బూనవె వాయునందనా! ౨౪

చ॥ జలనిధి దాటి తెరసుం సాయసుమాక చరించి [illegible]గా
నెలకువతో బురంబు జొరమెల్లగ [illegible] లంకిణి యుద్ధగింపగా
ఒకిమిని దాసి గెల్చి పరిపంథులు [illegible] బట్టణంబు వా
కిలి విడిపించి చొచ్చి పరికించవె సీతను వాయునందనా॥ ౨౫

ఉ॥ నీమమునగము వేగమున గేవల వాయువ్యభంగి జొచ్చిన
సౌధము మనోద్భవతిన్ దనరి సర్వవిధంబులనొప్ప కామినీ
స్తోమము గన్నులారగని సుప్త వరాంగన లందు రావణు కాం
తామణి గానలేక బరితాపము జెందవె వాయునందనా!

చ॥ శ్రమకము తోడనొప్పియును దాల్మిని గాంచవె యూయశోకమం
దమర వధూత్ర మోత్రమమహామహిమాద్భుత దివ్యగేహముల్
హిమకరమాలికానికర హృద్యవిలోకనజాలశాంత్ర మ
గ్రమదనుజాంధ కారముగ రాముని కామిని వాయునందనా! 27

ఉ॥ రామునియందె చిత్తమిడి రాక్షస కాంతల మధ్యనొప్ప కాం
తామణి జానకిన్ గని మదంబును శోకము బెగ్గలంబుగా
నామెను బల్కరించుకొను నాశ మనంబు నలంకరించగా
బ్రేమను బత్రిషండము పరిష్కృదమిచ్చెగ వాయునందనా! 28

ఉ॥ ఆతరుశాఖమీద సమయంబును వేచియునుండి యుండ సం
జాత మనోవికారమున సజ్వర మావనభూమి కా సిశన్
చిత్రవివేకిమై దనుజవీరుడు రావణుడేగుదెంచు ని
ర్వ్యాతరవంబునన్ బదిలముచ్ఛట్ట నుండవె వాయునందనా! 29

చ॥ దశవదనుండు వచ్చుటను దవ్వుగ గాంచి శరీరధర్మముల్
వశమున వత్తిలంగ రఘువంశకులాంగన గడ్డిపోచనే
దశముఖదృష్టి కడ్డమిడి ధైర్యము జేకొని వానిదోష్ట్య మ
త్యశుభదమాటచేత వసట్టందుట గాంచవె వాయునందనా! 30

చ॥ నయమున దర్జనంబునను నర్మమునన్ విఫలార్థమేర్పడన్
హయవదనాది దైత్యయువిధావళి శాసనచేసి రావణుం
డయశము జొప్పడంగ జను నంతట జానకి యాత్మహత్యకై
స్వయముగ గొమ్మమీద సిగవైచుట గాంచవె వాయునందనా! 31

ఉ॥ జానకి నిశ్చయంబుకడు సంకటమిచ్చుట జేసి వేగమే
దానిని మాన్ప రామచరితంబును గానముచేసి మోదమ
మ్మానిని కొంచ నంగరము నక్కవతోడ నొసంగి దుఃఖముల్
మానగజేయవే దనుజమండలి నిద్రిల వాయునందనా! 32

చ॥ కాలవిశేషదోషమున గష్టములందెడి రాముస్వామినిన్
శీలముతోడ రాముకడ జేర్చదలంచి యెఱుంగజేయగా
జాలికజే సిసీత కపిశీత్వమటంచు వచించ ఖిన్నతన్
శైలవరంబు బోలు నిజసత్వము జూపవె వాయునందనా! 33

చ॥ గురుతర కామరూపమున గూర్మిని మేరునగంబు తుల్యమై
సురుచిర కాయమయ్యెడల జూపి తదీయ హితానుకారివై
గరిమ నిజాకృతిన్ మరల గైకొని యామె యొసంగినట్టి సుం
దర మణిరాజమున్ బడసి ధన్యత గాంచవె వాయునందనా! 34

చ॥ కాకవిభంజనంబు తిలకంబును గాంత్రు డొనర్చు గాథ సు
శ్లోకుని కానవాలుగ విశుద్ధమనంబున జెప్ప సీత క
స్తోక కుతూహలంబొనరు సూక్తుల నమ్మిక నిచ్చి వేగని
ర్వ్యాకుల ధైర్యమొప్ప రణరంగము బూనవె వాయునందనా! 35

ఉ॥ వచ్చిన కార్యమే నెఱపువాడొక దూతయనంగనానె తా
వచ్చిన వార్తన్ రావణు డవశ్య మెఱింగిన యుక్తమౌగదా!
పచ్చెగ వృక్షవాటిలని వైరము బూని యశోకకానన
మ్మిచ్చెము లేని శౌర్యమున నూడ్చవె మున్నటు వాయునందనా

చ॥ వనమటు భగ్నమౌట వనపాలకులయ్యెడగాంచి వేగమ
ద్దనుజపతేణ్యు మ్రోలి విశదంబొనరించిన నుగ్రమూర్తులై
యనిపిన కింకరవ్రతతి నాలుగున్ మడియంగజేసి య
వ్వనమున చైత్య దేవళము వ్రచ్చవె కృద్ధత వాయునందనా! 3

చ॥ రణహత శేషకింకరులు రావణుచెంత బరాజయమ్ము
వర్ణి నిజదేహ జాలముల సర్వము జెప్ప బ్రహ
గుణగణదుర్జయున్ బనుప గోపము తీ
రుణ పరిషూహతిన్ దునిమి రూపడ జే

వాయునందన శతకము.

అంతట మంత్రిపుత్రులను నాజికి బంప విచిత్రమూర్తినై
క్రాంతసమస్త దిగ్వితతి భ్రాజిలి కాలనుజేత రాయుధున్
వాంతిలు శోణితాదుల వ్రాలగ జేయవె నారి నేస్తురిన్
శాంతి యొకింత లేకయును సత్వరమయ్యెడ వాయునందనా! ౩౯

ఉ॥ సచివకుమారు లప్పగిని జచ్చుట గాంచి దశాస్యు డుగ్రుడై
ప్రమద బలాఢ్యులైన సచివప్రవరాగ్రిల పంచకమ్ము న
న్నుచిర శరాస్త్రసంపదనియుద్ధుల నంపిన బంచకమ్మునన్
రచితయమాలయాతిథులుగ రంజిల జేయవె వాయునందనా! ౪౦

సురలను లెక్కగైకొనని శూరులు దోర్మలభంగి మగ్గినన్
జెరపు దలంచి వేసటను జింతిలు రావణు నాలకించి వే
గిరము కుమారు డక్షుడను ఖేదము వాప పరాక్రమంబునన్
దురము నొనర్ప డీకొనడె దోర్బల మొప్పగ వాయునందనా! ౪౧

ఉ॥ అక్షకుమారు డప్పగిది నాహవభూమిని విక్రమించినన్
బక్షివరుండు పన్నగము బట్టి విదల్చెడి రీతిదోచ బ్రి
త్యక్షము వానిబట్టి మహాదద్భుత లీల వధించి మించవే
రాక్షససైన్యమయ్యెడ బరాభవ మొందగ వాయునందనా! ౪౨

చ॥ తనయుని చావుచే మిగుల తత్తర పాటొనగూడ రావణుం
డనిమిష రాడ్విజేత సమరాజికి బంపడె నిజ[illegible]రేశ్వరుల్
ఘనమగు కశ్మలంబునను గార్యవిమర్శన మాచరింపగా
వనరుహసూతి సంతసిల వాయువు ఖేతిల వాయునందనా! ౪౩

చ॥ ఖరశరు డింద్రజిత్తు విశిఖంబుల దిక్తతి గప్పుచున్ వడిన్
దురమున దేజరిల్ల బదదోర్నఖ దంతశరప్రచండతన్
స్థిరతర దైత్య లక్ష్యమును జిందర వందర జేసి దైన్యము
చ్చైరు వేసగన్ జరించవె విజృంభిత చాతురి వాయునందనా! ౪౪

చ॥ తన శరలక్ష్య సంపదటు దక్కమి భీతిలి దైన్యమాత్మలో
వెనగొన దైత్యుడయ్యెడల బెద్దగు జింతిలి వేరుదోచమికా
వనరుహ సంభవాస్త్రమున వధ్యతలేమితలంచియంత బం
ధనమును నైన జేయ నిను దాకొనబూనడె వాయునందనా!

చ॥ గరిమ బితామహాస్త్రమున గట్టదలంచిన దైత్యు గాంచి స
త్వరముగ నెల్ల డెందముల దాల్మికలంకముగాంచ నిర్జరే
శ్వరులు విరంచనుగ్ర స్మరణ సల్పుచునుండగ రక్షణాపే...
జ్వరమును బొందవైతివి ప్రశస్తమనోధృతి వాయునందనా!

చ॥ తనువు మహాస్త్రపాతమున దాడితమై నిజచేష్టమానినన్-
వనరుహసూతి దివ్య వరవైభవ మయ్యెడ సంస్మరించుచున్
మనమున ధైర్యమింతయును మానక రాముని నాత్మ నిల్పి స
ద్వినయముతో నెవేంగనె నవీన విధంబున వాయునందనా!

...మై దనరి దైత్యభటుల్ శణవల్కలాదులన్
పావనమైన దేహమున బంధనముల్ దగజేయ వెంటనే
యా విబుధాళి సంతసిల నబ్జభవాస్త్రము వీడిపోవగా
రావణ సూతి భీతి బవరంబున జెందడె వాయునందనా!

చ॥ మరియొక భంగి కార్యమును మానక జేయగలేక దైత్యుదు
ర్ధర భయమొందుచుండినను ధీరత రావణుతో బ్రసంగము
త్తరి నొనరింప నోపునని తద్వ్యధలెల్ల సహించి యుండగా
గరిమ దశాస్యు మ్రోలకును గైకొని పోరొకో వాయునందనా!

చ॥ దశముఖు సమ్ముఖంబునను దద్దయు గాగల వాక్ప్రచారమున్
విశదముగా నొనర్చిన భవిష్య విశేషఫలంబు పేర్మినే
విశసన తుల్యమై దనరు విస్తృత వాలముగాల్చ సీతచే
బ్రశమితవహ్ని దాహమొగి భాసిలె గాదొకో వాయునందనా!

॥ దనుజవరేణ్యు నాజ్ఞనటు దాహితమయ్యెను శీతలంబుగా
జనక సుతాప్రభావమున శాంతముఁ జెందిన వహ్ని తృప్తికై
పనిగొని లంక నెల్లయును భస్మముగాఁగ బరాక్రమించినన్
దనుజులు బాలవృద్ధ సహితంబుగ మ్రగ్గిరె వాయునందనా! ౫౧

చ॥ అసుర నికేతనంబులు నగ్నిసమర్పణమంది కూలగా
కసిమసి జెంది జీవతతి క్రందియడంగ దృణోపమంబుగా
బ్రసరితమైన నార్తరవ బాధితమై దిశలొప్ప సీతకై
వ్యసనము జెందవే కుశలవార్త నెరుంగక వాయునందనా! ౫౨

ఉ॥ చారణు లాకసంబునను జానకి సౌఖ్యము ముచ్చటించగా
దీరిన మానసవ్యథల దెప్పున నామెనుగాంచి ధీరతన్
వారినిధిన్ దరించుతరి వాయువు నందితమై వెలుంగ నో
ప్పారు పతంగ రాట్ప్రతిభ భాసిలనే మును వాయునందనా! ౫౩

చ॥ వనధి తరించు వేగమున వారిద గర్జన సన్నిభంబుగా
వినబడు నాదమయ్యెడల వీనులబండువు జెంప నద్దరిన్
వనచరులెల్ల గూడి నిజవాలము లెత్తుచు వృక్షశాఖలన్
గొని తగ పైకి మూడు క్రాలిడి గూర్మి వెలుంగరె వాయునందనా! ౫౪

చ॥ కనబడె సీతయంచు ఘనకౌతుక వాక్యము నుచ్చరించుచున్
వనచర మిత్రసంతస మపార్యముగాఁగ ధరిత్రి డిగ్గి వా
రొనరగ జేయు సత్కృతుల నుబ్బు వహించి ఫలాదులాసుచున్
మనవె కథాప్రసంగముల మన్ననగై కొని వాయునందనా! ౫౫

చ॥ వనధిని దాటు టాదిరఘువర్యుని కామిని గాంచివచ్చు వా
ర్తను వివరించి మిత్రసహితంబుగ గౌతుక ముప్పతిల్లగా
జని మధుపాన సక్తులగు సఖ్యుల కోరికదీర్చి వేగ మా
యినకులవర్యు సన్నిధిని నిమ్ముగ జేరవె వాయునందనా! ౫౬

చ॥ రాముని సన్నిధానమున రాక్షస మధ్య వసించియుండు త
న్మాయిని పత్నినంబు దగు భంగి వచించి శిరోమణీంద్ర ము
ద్రామ యశోభిరాముడును దానియు భక్తి నొసంగి రాఘవున్
డమిత శాంత హృద్వ్యసన ధీమణి జేయవె వాయునందనా! ౫౭.

చ॥ జనకజ గాంచనైకొని సాహసముంగని సత్కరించ నె
య్యమ్మున వేరుగానక సమస్త హితుల్ గనుచుండ గౌగిటన్
గొని రఘురామపవిత్ర మాటు గూర్చి జనంబును గుస్తరించి చే
స్పృశుగద నీశరీరమున స్వీయబలంబును వాయునందనా! ౫౮.

చ॥ అనఘను చికీర్షత్యముల్ దలచి దానవసైన్య బలాధికంబులన్
ముదమున విన్నమీదట సమూపసరణంబును నాజ్ఞ చేయగా
పెం మహాత్ము రాముని గడుపేడక మూపున జేర్చి మోయుమన్
దనుమ భక్తిభావమును సమ్మతి జూపవె వాయునందనా! ౫౯.

చ॥ అనఘ సమాన వేగులగు పంకరుహాప్త సుతాది వీరులా
హవమున రావణున్ వ్యథము హర్షముతో వెలుగొంద వార్థి దే
గుమ వనరాజిలో నిజవహ్నిని రాముడు నిల్పి తోయధి
స్తవము సరించు మంత్రపు మహాధ్యత బూనడె వాయునందనా! ౬౦

ఉ॥ నీరధితీరమండపుల నిల్చిన రాముని రావణానుజుం
డారయ జేరవచ్చిన సహాయము నొవ్వి సఖిత్వమేర్పడన్
గూరిమిజూపి కార్యమున కూర్మితముగా దర్చి సాగరో
త్తారణ కార్య భారమున దాల్మివహింపవె వాయునందనా! ౬౧

ఉ॥ చేర్చిన యావిభీషణుని చెల్మికి సంతసమంది రాముడో
ప్పారు సుహృత్స్వభావమున భాసిలి లంకకు రాజుచేసి వి
స్తార యశోభిరాముడుగ సాగరముం దరియించ వేగదో
స్సారము జూపడే దశదిశల్ వెలుగొందగ వాయునందనా! ౬౨.

ఉ॥ సాగరు డా రఘూద్వహుని సాయక తీవ్రము నోర్వలేక ని
ర్వేగతరంగుడై నిజశరీరముతో బొడచూపి శైల సం

యోగముచేత నొప్పు శతయోజన సేతును గట్టి శిల్పి శా
స్త్రాగమ వేత్తయౌ నళుని దగ్గరయు బూన్పడె వాయునందనా! ౭౩

చ|| నలకృత సేతుమార్గమున నర్మిలి లంకను జేరి పేర్చినన్
దులవ దశాస్య సూనుడొగి దుస్సహ నాగమహాస్త్ర బద్ధులై
యిలబడ రామలక్ష్మణుల నిష్క్రియుల జేయగ వైనతేయునిన్
బలిమిని సర్పబంధనము బాయగజేయుడె వాయునందనా! ౭౪.

ఉ|| రాక్షసముఖ్యు డంప సురగాఢ్యుడు దోర్జ్వలుడై దనర్చు ధూ
మ్రాక్షుడు యుద్ధరంగమున రావణుబోలి విరాజిల్లంగ గ్రో
ధేక్షణ తీక్ష్ణవహ్నిసటు నేర్పడజేసి నగోత్తమంబునన్
దక్షుణ మూలతెన్ దునిమి దర్పము జూపవె వాయునందనా! ౭౫.

చ|| తదుపరి వజ్రదంష్ట్రి నడిదంబున నంగదు డాజి దుంపగా
విదితయశుం డకంపనుడు వేగముగా రణకేళి సల్పినన్
హృదయమున వానినొత్తి నిజముష్టి నిపీడితు జేసి చెట్టుచే
జదమవె వాని మస్తకము చిట్లిపడంగగ వాయునందనా! ౭౬.

ఉ|| నీలునిచే బ్రహస్తు డొగి నిగ్గిన పిమ్మట రావణుండు దు
ర్వ్యాలుడు వచ్చి లక్ష్మణుని శీఘ్రము శక్తిని గొట్టి పుట్టిచే
నాలమునందు మూర్ఛిలగ నారయ వాని నోనర్చి లక్ష్మణున్
నిలగ రాము జేర్పవె నిలింపులు మెచ్చగ వాయునందనా! ౭౭.

చ|| అరదమునందు మూర్ఛిలియు నంతట మేల్కని నట్టి రావణున్
దురమున దాకు రామునికి దోడ్పడ నయ్యెడ వాహనంబవై
స్థిరముగ నిల్వ దైత్యు డొగి దీనత జెంది వినష్టచాపుడై
బిరబిరబారి పోయెగద బింకము డిగ్గుచు వాయునందనా! ౭౮.

చ|| ఘనుడగు కుంభకర్ణుడని గాలుని బాంధవుడై చనంగ మీ
రిన తమకంబు తోడ జెలరేగి నరాంతకు డాదిగా దశా
స్యుని తనయుల్ మహోదరుడు నుద్ధతి బోరొనరించ నంగదుం
డనుపముడై నరాంతకుని నాజిని దుంపడె వాయునందనా! ౭౯

ఉ॥ అంతట భీకరుండగుచు నాలము జేయ గడంగినట్టి దే
వాంతకు ముష్టిఘాతమున యామ్యపురాతిథుచేసి యాజి సి
ద్ధాంత నిరుక్తశక్తి సముదంచిత భంగి తగన్ ద్రిమస్తకున్
వింతగ ఖడ్గపాతమున విద్ధుని జేయవె వాయునందనా! ౭౦

ఉ॥ నీలుని చే మహోదరుడు నిర్జితుడై పడ మత్తుడుగ్రుడై
కాలునిఁ బొంగి నాబుషభు గశ్మలుచేసియు వానిచే జెడన్
జేలెన మూర్ఛ కెన్ నిలిపి సిద్ధబలంబడతికాయు డెమ్మెయిన్
దాలిమిలేక వానరుల దగ్ధము చేయడె వాయునందనా! ౭౧

ఉ॥ వనరుహసూతి లబ్ధవర వైభవ మొప్పగ వానరౌఘమున్
జెనకెడి ధాన్యమాలిసుతు శ్రీలుమ లక్ష్మ డోర్బివాయు బో
ధనమున గీట దుఃఖపడు తండ్రికి మేలొనరింప దృప్తుడై
ఘనముగ నింద్రజిత్తు డొగి క్రౌర్యము జూపడె వాయునందనా! ౭౨

ఉ. రెండవసారి రావణి పరిశ్రమలబ్ధమహాస్త్రతీవ్రవే
గుండగుచున్ వియత్తలి నకుంఠిత వీర్యముతో జరించుచున్
దండి మగంటిమిన్ జెరుప తద్వ్యధ జిక్కక నేకధీరతన్
భండనమందు నిల్చినివి భద్రమొసంగగ వాయునందనా! ౭౩

చ॥ అని గపిసైన్య మెల్లయును నర్కకులాధిపులున్ బడన్ వడిన్
జని యతివేగ మౌషధుల శైలము దెచ్చి పునస్సజీవులై
దినకర వంశశేఖరులు దేజరిలన్ గపిసేన మేల్కొనన్
దనరిచి జీవనప్రద వదాన్యత గాంచవె వాయునందనా! ౭౪

చ॥ సమయమునన్ సహాయపడజాలగము న్నెపితామహాస్త్ర పా
తమును సహించి యుంటివి ముదంబున దానిఫలంబు పేర్మిమై
సుమహితకార్య మిప్పగిది శోభిలె గాదె విరించి ముఖ్యులున్
బ్రముదితులై వెలుంగ రిపుభంగము సేసర వాయునందనా! ౭౫

చ॥ అటుల పితామహాస్త్ర మొగి వ్యర్థము గాగ నికుంభ కుంభులన్
బటుతర యుద్ధ దుర్మదుల బల్విడి మ్రుక్కడగంగ సౌరిచే

ఁటిలుడు కుంభకుఁ బడఁగ గ్రుద్ధతుఁడైన నికుంభు ముష్టిచే
బటిమ సెడంగ జంపవొకో భండనభూమిని వాయునందనా! ౭౬

ణమున దండిఁబోవి మకరాక్షుఁడు నా ఖరసూను డంత జా
రణగణ విభ్రమంబు దగ రాజిలి వానరపావవహ్ని భీ
షణుఁ డగుటన్ రఘూద్వహుఁడు సత్వరుఁడై గమనించి వాని ధా
రుణి బడఁజేయఁడే దివి మరుత్తులు మెచ్చఁగ వాయునందనా! ౭౭

ఖరసుతు డాజి గూలిన విశ్వాసము దప్పి దశాస్యుఁ డండ భీ
కరశరు డింద్రజిత్తు పని గైకొని జేయు నికుంభిలంబు వా
నరగుమిచే విఘా పడ నైపుణిజూపి సుమిత్రసూనుచే
దురమున జావ ప్పశవె దుందుభు లొప్పఁగ వాయునందనా! ౭౮

తనయుఁడు ద్వ కోపమున దక్షిణ మాజిని రావణుండొగిన్
ఘనుని సుమిత్రసూను నటు ఘంటశక్తిని మూర్ఛిలంగ జే
సిన సకలౌషధి ప్రసిద్ధనగంబును దెచ్చు కార్యమున్
బనిగొని బూనవే నకు బక్కుని నంతటి వాయునందనా! ౭౯

మందులకొండకై చనెడి మార్గముచందొగి ధాన్యమాలికిన్
ముందట నక్ర మా టుల మూడిన శాపము బోనడంచి నిం
పొందగ మాయమౌని యగు పుణ్యజనున్ బరిమార్చికొండనే
తొందరచే బెగల్చికొని దూకవె లంకకు వాయునందనా! ౮౦

తెచ్చిన ద్రోణశైలమున దీప్తి వెలుంగు మహౌషధంబులన్
మచ్చికతో సుషేణుఁడు క్రమంబుగ నెల్ల గ్రహించి లక్ష్మణున్
జెచ్చెర మూర్ఛమానునటు చేసి వెలుంగగ రాముడెమ్మెయిన్
జచ్చి జనించినట్లు సహజన్ముని గాంచడె వాయునందనా! ౮౧

ప్రతికిన సోదరుం గలసి బాహుబలంబు విశేషమేదఁగన్
కృతగుణ టంకృతి ధ్వనుల ఘీంకృతి దిక్కుల బిక్కటిల్లగా
శ్రితవరచాపుఁడై వెలుగు దాశరథిన్ గని రావణుం డసిన్
నిరాశ జేకొనియు బాయక జేయడె వాయునందనా! ౮౨

శనిని స్యందన వర్గముతోడ నంప వే

వాయునందన శతకము.

గమున రఘూద్వహుండు ఘనకౌతుకమొప్ప రథంబు నెక్కి ప
జ్జెక్కముఖ శరప్రపీడనత ఖిన్నుని జేయుచు విక్రమించినన్
భ్రమగొని తేరిపై బడడె రావణు డెమ్మెయి వాయునందనా! ౯౩

చ॥ సమరముఖంబునన్ దనుజసత్తము డట్లు పరాఙ్ముఖుండునౌ
సమయమునందగస్త్యు డొగి సౌర రహస్యము రామమూర్తికిన్
క్రమముగ జెప్పిపోవగ జగన్మయుడై దగు విక్రమంబుతో
సమరహితార్థియై దశరథాత్మజు డొప్పగ వాయునందనా! ౯౪

ఉ॥ గగన సముద్ర.సామ్యములు గానగరాని విధంబునన్ సమం
బుగ రణకేళిసల్పు రఘుపుంగవ రావణ తుల్యమున్ వచిం
పగ నొగిలేక పోయెగద భావనజేయగ నెల్ల భంగులన్.
ఖగ సుర కిన్నరోరగులు కౌతుక మందగ వాయునందనా! ౯౫

ఉ. చిరము శరప్రవేగమున సిద్ధయశుండగు రామభద్రుడు ద
చ్చైరువుగ దైత్యవర్యు దశశీర్షములన్ సకిరీటకుండలో
త్కరముగ నూరుమారులు దెగంబడజేసిన బుట్టుచుండగా
స్మరణకు వానికారణము చయ్యన వచ్చెగ వాయునందనా! ౯౬

చ. వరబలమున్ స్మరించి రఘువర్యుడు మాతలిబోధనంబునన్
సరసిజసంభవాస్త్రమున సమ్మతి రావణు గూలనేయగా
సురగరుడోరగాదులొగి శోభిలుచుండగ రావణానుజుం
డగయ సహోదరస్థితికి వ్యాకులమందడె వాయునందనా! ౯౭

చ॥ తదుపరి లోకసమ్మతికి ధర్మవిచక్షుణు డంగనామణిన్
విదిత మహాగ్నిసందిశిత విస్ఫుటశుద్ధ పవిత్రమూర్తిగా
బదుగురు దేవముఖ్యులొగి పల్కగ జేకొని పుష్పకంబునన్
బదిలముగా నయోధ్య గను భావము జూపడె వాయునందనా! ౯౮

చ॥ సమరమునందు బడ్డ కపిసైన్యము మేల్కొనినట్లు లేవగా
నమరవరుం డనుగ్రహము నారయజేయ నయోధ్యకయ్యెడన్
విమలమనః ప్రమోదమున వేగమె బోరె విమానమెక్కి దే-

వాయునందనశతకము.

సమ్ముగ రఘూద్వహుండొసగు మన్నన గైకొని వాయునందనా!
నెమ్మిని నయోధ్యలో నఖిల కౌతుక మొప్ప మహాభిషేకమున్
దరయగ సత్కృతుల్ వడసి యా రఘురాముని నాజ్ఞ నెల్లరున్
ద్దుల్లి చనంగ నీవచట దాస్యమొనర్చుచు నుండి సర్వమున్
మర్చి విబోధనాబ్ధి సుగమంబు వహించవె వాయునందనా! ౯౦

ఉ॥ రాముని సత్ప్రసాదమున రాజిలి భక్తుల బ్రోవ నెల్లెడన్
క్షేమవిధాయివై నెగడి శేముషి రాముని యందె వర్తిల్లగన్
గీముగ గంధమాదనము గీతిన్ వహింపగ వాయుభంగి ని
ష్కాముడవై చరించవె ప్రసన్నముఖంబున వాయునందనా! ౯౧

ఉ॥ కోరిక్క లేకపోయినను గూర్మిని రాముని శాసనమ్మునన్
వారిజసంభవత్వమును వచ్చెడిబ్రహ్మయంబునందు స
త్వారిగ జేయసిద్ధపడి వక్రత లేక జరించుచుండు వం
దారుజనావనోద్యము ముదారత జూపవె వాయునందనా! ౯౨

చ॥ హిమ్మపదగంబునన్ నిలిచి యింతిహితంబు గోసరింపదివ్యకం
జము గొననేగు భీమునకు సమ్మతి సోదరభావ మేర్పడన్
సుమహిత విశ్వరూపమును జూపి సహాయము చేయవే సుబో
ధమునను సాహసంబుగ సర్వవిధంబుల వాయునందనా! ౯౩

చ॥ బలమ్ము యశంబు బుద్ధియు శుభంబుగ ధైర్యము నిర్భయత్వము
మ్మలికము లేమి వాక్పటిమ మాంద్యవిహీనము నీదు సంస్మృతిన్
బొలగనుండు నెల్లెడల దోచవు జాడ్యము లెవ్వియున్ ధరన్
సలలితభంగి భక్తులను సమ్మతి బ్రోవవె వాయునందనా! ౯౪

చ॥ భవదనుకంపనంబు నిజభక్తులపాలిటి కల్పవృక్షమై
భవభయ నిర్వముక్తి యొగి భాసిలుచుండ భవత్పదాబ్జమున్
ధ్రువముగ నమ్మినాడ నను దోషినిగా దలపంగ బోకుమా
[illegible]త్యనిధి రాక్షసమర్దన! వాయునందనా!॥ ౯౫

[illegible]లు పుట్టుచుండుటయు తథ్యము మానస వృత్తి యుండగా

ఫలములు నైష్ఠికంబగుచు భాసిలు నందుకు గుంద యోగ్యమే
కలుషములు లేములున్ గలుగు గాలవశంబున గాకపోవునే
చలనములేని నీదరణసంస్కృతి నిత్యము వాయునందనా! ౯౬

జగముల గాలవేగమును సర్వవిఘ్నంబుల జూచి చూచి మీ
రగ విహితంబుగాని విధి రంజిలుచుండగ భ్రాంతి యేర్పడెన్
యుగములు సెల్లినన్ జెడునె యొప్పిదమౌ కులధర్మమెయ్యెడన్
సుగమము జూపవయ్య-విధి శోభిల నిద్ధర వాయునందనా! ౯౭

ఉ॥ పురముల బల్లెలన్ నిలచి భూసురకృత్యము నిర్వహింప దు
ష్కరమగు కాలమేర్పడియె గర్ణకఠోరములైన నిందలన్
బోరలి గృహాంతరంబులను భుక్తికి లేక కృశించి చావ
దగుణములేర్పడెన్ ద్విజుల దద్దయు బ్రోవుము వాయున ౯౮

ఉ॥ ద్విజులు కులోచితంబులను దీసతలేక దనర్చుచుండినన్
గజనుల బాధలేర్పడక గూర్మిని బ్రోవగ బూనువారలై
విజిత దురీహులై మనుచు వేడ్కదలిర్చు మహాత్ములొప్పగా
భజనమొనర్తు నీచరణ పంకరుహంబుల వాయునందనా! ౯౯

ఉ॥ భూసురరక్షణంబునను బుష్కలమైన హవిస్సులేర్పడన్
భాసముగోవులన్ దనుప గాలపయోదము లిచ్చు వృష్టులన్
భాసిలు సస్యసంపదలు బాధలడంగును మానవాళికిన్
మీ సము లెవ్వరీ పనిని మేలని దీర్పగ వాయునందనా! ౧౦౦

ఉ॥ గోవుల విప్రపుంగవుల గూర్మిని గాచెడి దానికన్న సం
భావనమైన ధర్మమిల భాసిలనోపునె మాలమాదిగల్
భూవివరమ్మునన్ బ్రబలి భూసురవర్ణము వేసజొచ్చినన్
బ్రోవగ బూను సద్విమలపుణ్యు డెవండగు వాయునందనా! ౧౦౧

ఉ॥ కృపగలవాడని లోకహితగీతిక వహింపదలంచితేని బ్ర
హ్మపదము బూనువాడవను మాటనిజంబగునేని ఘోరపా
పపుకలి బాధ విప్రులను బాసి యడంగగ విక్రమించ సి

పట్టుపట్టుముతోడ నిన్ దలతు గావ్రము వేగమె వాయునందనా!

ఉ॥ దినదినమున్ ద్విజుల్ నిగమ దృష్టవిధంబున సంధ్యవార్చుచున్
వినమిత జిహ్వచాపలము వృత్తిని నొప్పి కులాభిమానమున్
మనమున మానకుండినను మంచి జగంబున దేజరిల్లెడిన్
గనుక ద్విజుల్ కులోచితము గైకొన జేయుము వాయునందనా! ౧౦౩

చ॥ దివిజులు మిన్నకుండినను దివ్యమునుల్ మునివర్యులిట్లు భూ
దివిజులఖండగపాటులను మదిన్ దలపోయక మానకుండినన్
వివిధపురాణ ధర్మములు వేదము లాగమనిశ్చయంబులున్
ష్టప్రవముగ నీటిబుగ్గలుగ రూపరిబోయెడి వాయునందనా! ౧౦౪

ఉ॥ కోరిక నేపవిత్రవర్యులు యుద్ధంబున నిర్భయవృత్తి వర్తిలన్
వారిజనే వారి డెందముల సంశయముల్ చెడ శుద్ధభావులై
వ్యారిగ మనంబునన్ దనరగా శ్రుతి బోధవగ వైదికంబునే
దారుగ శరణ్యమందు దలపన్ దగ బోధవుము వాయునందనా! ౧౦౫

ఉ॥ ఏనాటి బోవుచోటికి నహీనకృపామతి దోడునీడగా
బూనికతోడ వర్తిలుచు బూనిన దెల్ల ఫలించ నిత్యమున్
మానక నీ పదాబ్జముల మానసమందొగి చేర్చిగొల్చెదన్
దీనుని జిన్నచేయకుము దీనజనావన వాయునందనా!

చ॥ జయజయ! జానకీహృదయ సంకటమోచన! కీర్తిమండితా!
జయజయ! గోష్పదీకృత విశాలసరిత్పతి! నిర్జితాసురా!
జయజయ! దగ్ధదైత్యపుర! సర్వసురాసుర వంద్యవర్తనా!
జయజయ! భక్తవత్సల! నృశంసవిదారణ! వాయునందనా!

ఉ॥ చిన్నమరాజవంశమున జేర్మిని వెంకటసుబ్బయాఖ్యతన్
బున్నమసుబ్బరాయిలకు బుట్టితి స్కందపురంబునన్ మహో
పన్నత గాథలన్ నిను సభక్తి భజించితి సత్ప్రసాద సం
ఛిన్న విపత్ప్రయాసమ్ములను సిద్ధినొసంగుము వాయునందనా!॥

సంపూర్ణము.

13486